నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®


20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 4-12-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 209 రూ॥ 6.00


## బావ చెప్పాడు




రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్దాని ఎపిసోడ్-28

## బామ్మర్ది ఆచరించాడు?



బావ బామ్మర్దుల భూ బాగోతాలు?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

రంగారెడ్డి జిల్లాలో అన్యాక్రాంతమైన భూములు? అప్పనంగా మింగిన భూముల విలువ వందల కోట్లు?

బావ బామ్మర్ది భూ బాగోతాలు త్వరలో మీ“నేటిధాత్రి”లో “ఎక్స్‌క్లూసివ్”గా



# అధికారులా... రాబందులా!?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

## ఉద్యోగులా... వ్యవస్థకు పట్టిన చీడపురుగులా?






## పదేళ్లలలో పది తరాలకు సరిపడ ఆస్తులా!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





- పరాన్న బుక్కులై సమాజాన్ని పీల్చి పిప్పిచేస్తారా?
- వ్యవస్థకు పట్టిన గ్రహణాలు..ప్రజల పాలిట శని గ్రహాలు.
- ఉద్యోగంలో చేరి పదేళ్లు కూడా కాని వారి ఆస్తులు వందల కోట్లా!
- కింది స్థాయి అధికారుల సంతకాల విలువ వందల కోట్లా!
- వారికి సహకరించిన పై స్థాయి వాళ్లు వేల కోట్లు వెనకేసుకున్నట్లేనా!
- ఏఈఈ సంపాదనే వందల కోట్లు దాటితే!
- అతనికి సహకరించిన పై స్థాయి అధికారుల ఆస్తులు ఎన్ని కావాలి!









- కింది నుంచి పై స్థాయి వరకు ఈ పంపకాలు ఎన్ని వేల కోట్లు దాటి వుండాలి!
- తెలంగాణ రాష్ట్రములోని అవినీతి ఉన్నతాధికారుల ఆస్థులు ఎన్ని లక్షల కోట్లు కావాలి!
- ఏఈఈ నటేష్ తోనే విచారణతో వదిలేస్తారా!
- అన్ని స్థాయిలలో అధికారుల ఆస్థులను ఆరాతీస్తారా!
- రెరా విషయంలో అదే చేశారు!
- బాలకృష్ణ తర్వాత ఇంత వరకు ఎవరి ఆస్థులు బయటకు రాలేదు!
- ఇరిగేషన్ లోనూ అదే కొనసాగిస్తారా!
- రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల అవినీతి కనిపించడం లేదా!
- వందల కోట్ల భూ బదలాయింపుల లావాదేవీలు చూడడం లేదా!

- రంగారెడ్డి జిల్లాలో ఇటీవల వందల కోట్ల రూపాయల భూములు చేతులు మారలేదా!
- పై స్థాయి వాళ్లను విచారించాల్సిన అవసరం లేదా?
- పదేళ్లలో రిజిస్ట్రేషన్ శాఖలో జరుగిన అవినీతి వెలికితీయరా?
- జిహెచ్ఎంసి లో అవినీతి అధికారులపై చర్యలు వుండవా?
- వారి ఆస్థులు జప్తు చేయరా?
- శివారు మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగాల అవినీతి కనిపించడం లేదా?

12లో







# నేటిధాత్రి

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

నిష్పక్షపాత వార్తల నిజరూపం



బుధవారం 4-12-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 209 రూ॥ 6.00


# ఖబర్దార్

## తెల్చుకుందాం రండి

### కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి మాస్ సవాల్



- హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం
- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా?
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- ప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ

హైదరాబాద్,నేటిధాత్రి:
ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో

5 లో

# కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై చర్చ



- సమీకృత పర్యాటక్, స్పోర్ట్స్ పాలసీ
- ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ
- ఐటి,గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీకి ఆమోదం
- ఏపీ టెక్స్‌టైల్ అపరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ ఆమోదం
- రాజధాని నిర్మాణానికి వేగంగా చర్యలు
- ఏపీ కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు

అమరావతి,నేటిధాత్రి:
కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై కేబినేట్ భేటీలో మంత్రివర్గం కీలకంగా చర్చించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమీకృత పర్యాటక

5 లో



## నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ

చండీఘడ్,నేటిధాత్రి:
రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

5 లో

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ. 3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న

5 లో

## హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

- రూ. 50 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు




హైదరాబాద్,నేటిధాత్రి:
హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం

5 లో

## రేషన్ బియ్యం అక్రమ రవాణాతో మాకేం సంబంధం



- మా వియ్యంకుడిది పారాబాయిల్డ్ రైస్ వ్యాపారం
- ఎన్నో ఏళ్లుగా ఈ వ్యాపారం సాగుతోంది
- మాజీమంత్రి పేర్ని నాని విమర్శలపై మంత్రి పయ్యావుల కౌంటర్

5 లో



## శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ గారి అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతాచారి! జై తెలంగాణ.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# లక్ష కేసులు పెట్టినా సరే

## ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు




హైదరాబాద్,నేటిధాత్రి:
సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్యస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని

5 లో

## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

హైదరాబాద్,నేటిధాత్రి:
మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీనీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.




5 లో

## పుష్ప-2 టిక్కెట్ ధరల పెంపు

ధరల పెంపుపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,నేటిధాత్రి:
టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా టికెట్ ధరలు పెంపుపై హైకోర్టులో విచారణ జరిగింది. బెనిఫిట్ షో లకు భారీగా టికెట్ ధరలు

## పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



హనుమకొండ,నేటిధాత్రి:
హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాట ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు

5 లో

# బిల్డ్ నౌ

## యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం

- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం



హైదరాబాద్,నేటిధాత్రి:
భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళ వారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా

5 లో

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
04-12-2024 బుధవారం



# మెడికల్ కళాశాలలో ప్రారంభమైన ప్రత్యక్ష తరగతులు

**నర్సంపేట, నేటిధాత్రి :**

నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రత్యక్షంగా తరగతులు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో భర్తీ అయిన 50 విద్యార్థులకు మంగళవారం నుండి ప్రత్యక్షంగా క్లాస్‌లు ప్రారంభం చేశామన్నారు. బాలుర హాస్టల్లో 14 మంది, బాలికల హాస్టల్లో 26 మంది విద్యార్థులు నేటి వరకు జాయిన్ అయ్యారని మిగిలిన విద్యార్థులు కూడా త్వరలో జాయిన్ అవుతారని పేర్కొన్నారు. హాస్టల్లో ఉండే వైద్య




విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించబడినవని ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ తెలిపారు.

# వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వరంగల్, నేటిధాత్రి :**

వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయంను మంగళవారం నాడు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు, తదితర అంశాలపై వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తో మాట్లాడారు. అనంతరం కార్యాలయం ఆవరలో ఉన్న ఆదార్ కేంద్రంను, ఆర్ఐల గదులను పరిశీలించారు. వివిధ







పనుల కోసం కార్యాలయంనకు వచ్చిన ప్రజలను నేరుగా కలిసిన కలెక్టర్, మండల కార్యాలయం సిబ్బంది పనితీరు గురించి అడుగగా, ప్రజల నుంచి పాజిటివ్ స్పందన రావడంతో కలెక్టర్ సిబ్బందిని మెచ్చుకున్నారు. కార్యాలయం ఆవరణలో యేండ్ల క్రితం నుండి ఉన్న చెట్లను వాటి వివరాలు కనుక్కున్నారు. ఆఫీసులోకి వచ్చే ప్రజల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ పెట్టేలా చూడాలని, అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఏఎస్ఓ వెంకన్న, ఆర్ ఐ లు కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది ప్రణీత్, రాజు, శ్రీను, అవినాష్, తదితరులు ఉన్నారు.




# వరంగల్లో వ్యక్తి దారుణహత్య..!

- కేఎంసీ ఎదురుగా రంగంపేటలో డెడ్ బాడీ కలకలం
- హత్య చేసి కార్లో మృతదేహాన్ని పెట్టిన ఘటన కలకలం సృష్టించింది
- కాళ్లను తాళ్ళతో కట్టి హత్య చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.., డెడ్ బాడీ కారులో పెట్టి పరార్
- మృతుడు హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రాజమోహన్ గా గుర్తింపు

**వరంగల్, నేటిధాత్రి :**

వరంగల్ నగరంలో దారుణం చోటుచేసుకుంది. వ్యక్తిని హత్య చేసి, మృతదేహాన్ని కార్లో పెట్టిన ఘటన కలకలం సృష్టించింది. కాళ్లను తాళ్ళతో కట్టి హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు, కారులో డెడ్ బాడీని పెట్టి పరారయ్యారు. గమనించిన స్థానికులు మట్టేవాడ పోలీసులకు సమాచారం అందించారు. హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి వెలుగట్టి రాజా మోహన్ (60) గా మృతుడిని గుర్తించారు. పోలీసులు క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి డెడ్ బాడీని సాంట్రో కార్ (నంబర్ ఏపీ 36 క్యూ 1546) నెంబర్ గల కారులో వదిలేసి పారిపోయిన దుండగులు. మృతుడు కాకతీయ గ్రామీణ బ్యాంక్




విశ్రాంత ఉద్యోగిగా గుర్తించిన పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగంపేటలో కారులో వ్యక్తి మృతదేహం ఉండటాన్ని స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. ఆ వ్యక్తిని గొలుసులతో కట్టి చిత్రహింసలు పెట్టి, హత్య చేసి ఉంటారని, ఎక్కడో చంపి ఇక్కడ కారులో వదిలి వెళ్ళినట్టు పోలీసులు చెబుతున్నారు. క్లూస్ టీం తో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

## చెప్పిన అబద్ధం చెప్పకుండా... ఏడాదే

**శాయంపేట, నేటిధాత్రి :**

శాయంపేట మండలంలోని కూడలి వద్ద రాష్ట్ర అధ్యక్షులు గంగాలపు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆదేశాల అనుసారం బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి,రాజేందర్ రెడ్డి గడ్డం రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలు ఇప్పటి వరకు సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి బీజేపీ సవాల్ చేస్తుంది ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద ప్రజలకు 6గ్యారంటీలు 66 అబద్దా లతో సరిపెట్టుకుంది చేతకాని హామీలు ఇచ్చి



మోసపూరిత కుట్రలు చేస్తూ ప్రజలకు ఇస్తాను అని రైతు భరోసా, రైతుఋణమాఫీ లాంటి 6 గ్యారంటీలకు గండిపెట్టి రైతులకు మోసం చేస్తూ ఉంటే బీజేపీ పార్టీ చూస్తూ ఊరుకోదు రానున్న రోజులో తగిన బుద్ధి చెపుతారు రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్పి స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాల్లో బిజెపి పార్టీ విజయ దంక మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యకమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు సభ్యత్వ జిల్లా ప్రముఖ జన్న మొగిలి జిల్లా ఉపాధ్యక్షు లు మొగిలి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జగ్గయ్య బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, రాష్ట్ర జిల్లా మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల ప్రత్యేక రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**పరకాల, నేటిధాత్రి :**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పరకాల ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మధు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దివ్యాంగు ఉపాధ్యాయురాలు యం సంధ్యారాణి మరియు 9వ




తరగతి విద్యార్థి ప్రదీప్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

- జిల్లా ఇంటర్ విద్యాధికారి
- ఏవీవీ కళాశాలలో ప్రజాపాలన విజయోత్సవాలు

**వరంగల్, నేటిధాత్రి :**

ఏవీవీ జూ.కళాశాలలో ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన షెడ్యూల్ ప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ కళాశాలల్లో పలు క్రీడాంశాలపై పోటీలు నిర్వహించి ప్రజాపాలనా సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం నాడు ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ముఖ్య





అతిధిగా పాల్గొని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచారు. వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడాపోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పిల్లలు ఆటపాటలతో పాటు పలు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనాలని, సెల్ ఫోన్ లో ఆటలు ఆడి గెలవడం కన్నా, భౌతికంగా ఆటలాడితే శారీరిక ధృఢత్వంతో పాటు మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించవచ్చని అన్నారు. ఆటపాటలతో పాటు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి టెలీ మానస్, ఆంటీ డ్రగ్స్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మరియు సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి అధ్యాపకులు అనిత, శ్రీనివాసరావు, సంజీవ, శ్రీనివాస్ తదితరులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏం చేశారని సంబురాలు..?

- ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..? 46వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?
- 6 గ్యారెంటీల పేరుతో మోసం చేశారనా.., ఏ వర్గాన్ని ఆదుకున్నారని వేడుకలు..
- ఆడబిడ్డలకు 2500 ఇచ్చారా.., నిరుద్యోగులకు భృతి ప్రకటించారా..?
- రైతులందరికీ రుణ మాఫీ చేశారా..? అధికారం ఇచ్చిన ప్రజలను ఏడిపిస్తున్నరు.. అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రు..
- మంత్రి ఉన్నా వరంగల్లో అభివృద్ధి శూన్యం.. కాంగ్రెస్ ఏడాది పాలనపై ఛార్జ్ షీట్ విడదల..
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**

కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి సంబురాలంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు మంగళవారం చార్జ్ షీట్ రిలీజ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ.. ఏడాదిలో ఏం సాధించారని కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ.. వేడుకలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఓటు వేసి గెలిపించిన ప్రజల విస్మరించారని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీలిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కుంటిసాకులు చెబుతున్నారని మండిపడ్డారు. 46వేల కోట్ల అప్పులు చేసి సంబురాలు చేసుకోవడానికి సిగ్గుపడాలంటూ ధ్వజమెత్తారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం అంటూ లక్ష 40వేల కోట్లు దుర్వినియోగం చేస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ అంటూ వేల కోట్ల దుర్వినియోగానికి తెరలేపారని ఆరోపించారు. రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా హామీలిచ్చారని, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని ఏడాదైనా చేయకుండా.. తామేదో చేసినట్లు సంబురాలంటూ మళ్లీ డబ్బులు వృథా చేస్తున్నారని మండిపడ్డారు.

### అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్..

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను ఉద్దరిస్తామని హామీలు గుప్పించిందని, ఏడాదైనా ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని గంట రవి ఆరోపించారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదని చెప్పారు. ఇక యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు ఎంపీడీఓ కార్యాలయాల చుట్టు చక్కర్లు కొడుతున్నారని






చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి.. మోసం చేశారన్నారు. గతంలో కేసీఆర్ సైతం యువతను మోసం చేశాడని, ఇప్పుడు కాంగ్రెస్ సైతం అదే కోవాలోకి చేరిందన్నారు.

### రైతుల ఉసురు తాకుతుంది..

కాంగ్రెస్ రైతులను నిలువునా మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఫైర్ అయ్యారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే చేశారని విమర్శించారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారని, టెక్నికల్ ప్రాబ్లం అంటూ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు.

ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ ఆగం చేశారని మండిపడ్డారు. రైతు బంధు కట్ చేశారని, కాంగ్రెస్ వస్తే తమకు లాభం జరుగుతుందనుకున్న రైతులను నిండా ముంచారని రవికుమార్ ఆరోపించారు.

### వరంగల్ ను పట్టించుకోని మంత్రి..

వరంగల్ పట్టణం నుంచి కుడాకు భారీగా ఆదాయం వస్తున్నా.. నగరాభివృద్ధిపై దృష్టిపెట్టడం లేదని గంట రవికుమార్ ఆరోపించారు. కుడా నిధులతో కనీస అభివృద్ధి చేయడం లేదన్నారు.

కేఎంసీ, ఎంజీఎంలో కనీస వసతులు లేవని మంత్రి కొండా సురేఖ స్థానిక మంత్రి అయి ఉండి కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మంత్రి నెలకొసారి క్యాంపు కార్యాలయానికి వస్తున్నారని, ఆ ఒక్కరోజు ఆమెకున్న కోటరితో కార్యాలయం నిండిపోతోందని, సామాన్యులు సమస్యలు చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. ప్రజలంతా ఆమె గెలిపించి తప్పు చేశామనే భావనలో ఉన్నారని, తమ వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారని అన్నారు. బీజేపీ తరుపున ప్రజల కోసం కొట్లాడేందుకు తామెప్పుడు సిద్ధంగా ఉంటామని చెప్పారు..

### దళితులను విస్మరించిన కాంగ్రెస్ : మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్..

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి దళితులపై వరాలు కురిపించారని కానీ అమల్లో ఒక్కటి కూడా చూపించలేదన్నారు. ఎస్సీలకు రూ.5లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. పేదలకు ఏం చేయకుండానే విజయోత్స వాలు నిర్వహించడానికి సిగ్గుపడాలన్నారు.

వర్ధ న్నపేట ఎమ్మెల్యే నాగరాజుది ఏ కులమో ఎవరికీ తెల్వదని, ఆయన ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని, ఆయనకు దళి తుల సమస్యలు తెలియవని ఆరోపించారు.

### గ్యారెంటీల గారడీ : మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్..

కాంగ్రెస్ గ్యారంటీల గారడీ చేసిందని, 6 అబద్ధాలు 66మోసపు ముచ్చట్లతో అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆరోపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీల పేరుతో అనేక వాగ్దానాలు సుమారు 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను ఏడాది కాలంగా అధికార పార్టీ మోసం చేస్తోందని ఆరోపించారు. గతంలో మంజూరైన, ప్రారంభమైన పనులకు మళ్లీ శంకుస్థాపనలు, కొబ్బరికాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, తగిన సమయంలో బుద్ధిచెబుతారన్నారు.

### వరంగల్ పై చిన్నచూపు : బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రదీప్ రావు..

మంత్రి కొండా సురేఖ వరంగల్ ప్రజలను పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆరోపించారు. కేసీఆర్ సర్కార్ లో మంత్రిగా ఉన్నప్పుడు ఆయను వరంగల్ కు తీసుకొచ్చి పేదలకు అరచేతిలో స్వర్గం చూపించి మోసం చేశారన్నారు. ఆనాడు ఇచ్చిన హామీలకు నేటికీ అతిగతీ లేకుండా పోయిందన్నారు. నేడు కాంగ్రెస్ నుంచి మంత్రిగా ఉండి మళ్లీ సీఎంను తీసుకొచ్చి ఎన్నెన్నో హామీలిచ్చారని, అవైనా నెరవేర్చాలని మంత్రిని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరు అధికారంలోకి రాగానే మరోతీరుగా మంత్రి వ్యవహారం ఉందని విమర్శించారు. వరంగల్ లో ఒక్క పార్క్ లేదని, కూడళ్లన్నీ అందవిహీనంగా తయారయ్యాయని ఆరోపించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టిన కొండా సురేఖ కనీసం మౌలిక సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు.

వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహ ప్రముఖ్ జలగం రంజిత్, అసెంబ్లీ ప్రముఖ్ బన్న ప్రభాకర్, టాబేటి వెంకట్, నర్సంపేట ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

- వికలాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు.
- మండల వికలాంగుల అధ్యక్షుడు పులి రమేష్.

**నల్లబెల్లి, నేటిధాత్రి :**

ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో మండల వికలాంగుల అధ్యక్షుడు పులి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసివేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రోజువికలాంగులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని మనోబలంతో ముందుకెళ్లి సకలాంగులతో పాటు సమాజంలో సమానంగా ఉండాలని అన్నారు కార్యక్రమంలో తెలంగాణ ఫోరం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, నాయకులు కాసర్ల సాంబారెడ్డి, అనుముల మల్లారెడ్డి, ఆవు నూరి విజయ్, రమేష్ , రాజు, అరుణ్, సునీల్ తదితరు పాల్గొన్నారు.



# ఖబర్దార్ తెల్చుకుందాం రండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయం పట్టుకుందని అన్నారు. మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధించాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండిపడ్డారు. ఏడ్చే వాళ్ల గురించి తమకు బాధలేదని చెప్పారు. హైదరాబాద్ మునిగిపోతే మోదీ ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతేడాది డిసెంబర్ 3నే ప్రజాపాలనకు ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రపంచంతో హైదరాబాద్ పోటీ పడుతుందని తెలిపారు.హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని నడిపిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. రూ.7వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని వివరించారు. నగరంలో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్టీఆర్, కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి నిర్ణయాలతోనే నగరాభివృద్ధి చెందిందని అన్నారు. వైఎస్ హయాంలోనే హైదరాబాద్‌కు మెట్రో ప్రతిపాదన వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఐటీ, రియల్ కంపెనీలు వచ్చాయన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ.38 వేల కోట్లతో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారమని అన్నారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని చెప్పారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందన్నారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయన్నారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయపడుతున్నారన్నారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బీఆర్ఎస్ ఏడుస్తుందని విమర్శించారు. మూసీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నాయో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏమి తెచ్చారని నిలదీశారు. గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే.. కిషన్‌రెడ్డి గుడ్లప్పగించి చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూసీ పునరుజ్జీవనాన్ని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

చిత్తుశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధికి కిషన్‌రెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిధులు తెస్తారో.. గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయన్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలన్నారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టమన్నారు.. తెలంగాణకు మాత్రం నిధులు సాధించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.డిప్యూటీ సీఎం నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్ ఉన్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధిపై ఉపసంఘానికి బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపాదన లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేధావులు కూడా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఏం చేసినా.. అడ్డుకుంటాం అంటే ఒప్పుకోమని హెచ్చరించారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

# కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై చర్చ



**అమరావతి,నేటిధాత్రి:**

కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై కేబినేట్ భేటీలో మంత్రివర్గం కీలకంగా చర్చించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమీకృత పర్యాటక పాలసీ 2024-29తో పాటు 2024 నుంచి 2029 స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజన గిరిజిన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ మారిటైమ్ పాలసీకి, ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0కు, పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని డిసెంబరు 15ను ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహించడానికి ఆమోదం తెలిపారు. ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు సైతం చంద్రబాబు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ మంత్రివర్గ సమావేశంలో అదానీ పవర్ వ్యవహారంపై కీలకంగా చర్చ జరిగింది. వైసీపీ హయాంలో విద్యుత్ కొనుగోళ్లలో సెకీతో ఒప్పందంపై ఇటీవల ఆరోపణలు రావడం తెలిసిందే. సెకీ ఒప్పందంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చర్చించారు. అదానీ పవర్‌పై నిర్ణయం తీసుకునే వరకు పవర్ సప్లై అగ్రిమెంట్‌ని పెండింగ్‌లో పెట్టాలని మంత్రివర్గం భావిస్తోంది. అదానీతో గత ప్రభుత్వం విద్యుత్ ఒప్పందం కారణంగా రూ. 1750 కోట్ల ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. ఏపీ కేబినెట్‌లో ఈ విషయాలను సహచర మంత్రులకు చంద్రబాబు వివరించారు. విద్యుత్ ధరలు తగ్గించకపోతే ఒప్పందాన్ని రద్దు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. పెనాల్టీ చెల్లించడమే ఉత్తమమని మంత్రివర్గం భావిస్తోంది. అదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు చేసుకుంటే రూ. 2100 కోట్లు పెనాల్టీగా చెల్లించాల్సి ఉంటుందని కీలకంగా చర్చించారు. మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం అయింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కేబినెట్‌లో కీలకంగా చర్చించారు. పలు పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 3గంటల పాటు సమావేశం సాగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీ 2024-29కి ఆమోదం తెలిపాం. 2047లో భాగంగా ఒక కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనకు ఈ పాలసీ ఉపయోగపడుతుంది. ప్రభుత్వం కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్ వర్కింగ్ స్పేస్‌లు క్రియేట్ చేయాలని నిర్ణయం. వర్క్ ఫ్రం హోంకు ఈ విధానం ఎంతో ఉపయోగపడనుంది. ఇలా స్పేస్‌లు డెవలెప్ చేసే వారికి ఇన్సెంటివ్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల వ్యాపారాలతో పాటు ఐటీ కంపెనీలు అవే భవనాల్లో ఉండాలనే కోవర్కింగ్ స్పేస్ పనిచేస్తుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. వందమందికి వర్కింగ్ స్పేస్ ఏర్పాటు చేస్తే ఒక్కొక్కరికి రూ. 2వేలు చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ఏపీ టెక్స్‌టైల్ అపరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ 2024-29కి క్యాబినెట్‌లో ఆమోదం పొందింది. రూ.10 వేల కోట్లు పెట్టుబడులు ఈ రంగంలో రావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. చేనేత కార్మికులకు, పద్మశాలీలకు ఈ పాలసీ వల్ల ఎంతో ఉపయుక్తం అవుతుంది.

ఈ పాలసీలో రాయితీలు పెద్ద ఎత్తున రాయితీ ఇస్తాం, పీపీపీ మోడ్‌లో అయిదు టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు ఈ పాలసీ లక్ష్యం.ఏపీ మారిటైమ్ పాలసీకి క్యాబినెట్‌లో ఆమోదం. మూడు తాగునీటి ప్రాజెక్టులు ఆలస్యం అవ్వడం వల్ల జీవో 62 ద్వారా ప్రైజ్ ఎ÷-జడెస్ట్‌మెంట్ చేయబోతున్నాం. ఉద్దానం తాగునీటి వసతి పులివెందుల, కర్నూలులో డోన్ నియోజకవర్గాలకు పదిన్నర లక్షల మందికి తాగునీటి సమస్య తీర్చడానికి నిర్ణయం. దీనిలో ఒకటి మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గం కాగా మరొకటి మాజీ ఆర్థిక మంత్రి నియోజకవర్గం. పీఎంఏవై ఆర్బన్ , పీఎంఏవై గ్రామీణ్ పథకాల ద్వారా కేటాయించిన గృహాలు కొనసాగించి నిర్మించడానికి క్యాబినెట్ ఆమోదం. పీఎంఏవై ఆర్బన్ , పీఎంఏవై గ్రామీణ్ పథకాల ద్వారా కేటాయించిన గృహాలు కొనసాగించి నిర్మించడానికి క్యాబినెట్ ఆమోదం. పర్యటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వడం ద్వారా కొత్త ఉద్యోగాలు కల్పన సాధ్యం అవుతుంది. రాజధాని అమరావతిని ఎలక్ట్రికల్ మొబిలిటీ నగరంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం. రియల్ టైం గవర్నెన్స్‌ను తెచ్చి అప్పట్లో పాలనలో చంద్రబాబు రిఫార్మ్స్ తెచ్చారు. దీనికి సంబంధించి ఆర్టిజీ 4.0 అమలుకు ప్రతిపాదన. వాట్సాప్ ద్వారానే అన్ని రకాల సర్టిఫికెట్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అమరావతి రాజధాని పనులను కొంత మేరకు గత టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేశామని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆటలు ఆడి రాజధాని పనులను నిలిపేసిందని మండిపడ్డారు. ఆ పనులు ఆగిపోయినా ఏజెంట్లను అలాగే ఉంచారని.. వారి మిషనరీ ఇక్కడే ఉండిపోయిందని చెప్పారు. అప్పట్లో ఇచ్చిన టెండర్ల రేటుకు ఇప్పుడు చేయలేమని కాంట్రాక్టర్లు అంటున్నారని.. దీంతో సీఈలతో కమిటీ వేసి క్యాబినెట్‌లో అప్రూవ్ చేశామని గుర్తుచేశారు. 'అమరావతి రాజధానిలో ట్రంక్ రోడ్డు, లే అవుట్ రోడ్లతో పాటు చాలా పనులను చేశారు. రూ.11, 471 కోట్ల పనులకు అథారిటీలో ఆమోదం రాగా ఇవాళ క్యాబినెట్‌లో కూడా చెప్పి ఆమోదం పొందేలా చేశాం. అమరావతిలో పనులు చేయకపోగా ఉన్న రోడ్లను, ఏసీలు, డోర్‌లను తీసుకువెళ్లారు ఈ నష్టం రూ.286.78 కోట్లుగా అంచనా వేశారు. జీఎస్టీ ఇప్పుడు టెండర్లు పిలవడం వల్ల రూ.452.35 లక్షలు పెరిగింది. 360 కిలో మీటర్లు ట్రంక్ రద్లుకు ఎస్టిమేషన్ రూ.460 కోట్లు పెరిగాయి. 1200 కిలో మీటర్లు లే అవుట్ రోడ్లు, 3600 అపార్ట్‌మెంట్లు అందులో మేజర్ వర్క్ అయిపోయింది. అడ్మినిస్ట్రేటివ్ టవర్స్, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు ఈ నెలాఖరులోగా టెండర్లు పిలిచి పనులను పూర్తిచేస్తాం. అప్పట్లో రూ. 41 వేల కోట్లు బడ్జెట్‌గా వేస్తే ఇప్పుడు 30శాతం పెరగనుందని మంత్రి నారాయణ తెలిపారు.

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

# లక్ష కేసులు పెట్టినా సరే

## ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు



**హైదరాబాద్,నేటిధాత్రి:**

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

# హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

## రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్ఎంసీ(ఉఊఓఅ) పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. ల్గ÷డ్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో హైడ్రా కొరడా ఝుళిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఆక్రమించి, ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేసిన ఘటనపై హైడ్రా, పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నివేదించారు. గతంలో ఈ ఘటనపై కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వెంటనే చర్యలు తీసుకోవడం లేదని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న లక్ష్మారెడ్డి, హైడ్రా, మున్సిపల్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు ఆటపరికరాలను తిరిగి ఏర్పాటు చేశారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ, ఇతర పార్కు స్థలాల ఆక్రమణలపై కూడా ఫిర్యాదులు అందాయని, వాటిపై త్వరలోనే చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ఈ చర్యలతో బడంగ్‌పేటలో భూకబ్జాదారులకు గట్టి హెచ్చరిక వెళ్లిందని విశ్లేషకులు అంటున్నారు.

# బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం

**హైదరాబాద్,నేటిధాత్రి:**

భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళ వారం ప్రారంభించారు.సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది.హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పుల కు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటినీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా,స్నేహపూర్వకంగా ఉంటుంది.ప్రజలు,నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివర్ణించారు.బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటినీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఎఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవకాశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్దాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా.. 'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్క్వైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**హనుమకొండ,నేటిధాత్రి:**


హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాట ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పుష్ప-2 టిక్కెట్ ధరల పెంపు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా టికెట్ ధరలు పెంపుపై హైకోర్టులో విచారణ జరిగింది. బెనిఫిట్ షో లకు భారీగా టికెట్ ధరలు పెంచారని, సామాన్యులు మూవీ చూసే పరిస్థితి లేదని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలు రెండు వారాల్లో సమర్పించాలని మైత్రి మూవీస్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్కూల్ డేస్ లో రిలీజ్ రోజే సినిమా చూసిన సందర్భాలు ఉన్నాయన్న న్యాయమూర్తి..అయితే, పూర్తి నివేదిక పరిశీలించి ఆదేశాలు ఇస్తామని హైకోర్టు తెలిపింది. జీవోలను సైతం పరిశీలిస్తామని పేర్కొంది. రాత్రి 10 గంటలకు షో వేస్తే మధ్యరాత్రి 1 అవుతుందని పిల్లలకు నిద్ర అవసరమని హైకోర్టు అభిప్రాయపడింది.కాగా, పుష్ప-2 సినిమా టిక్కెట్ రేట్లను పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతించిన సంగతి తెలిసిందే. ప్రీమియర్ షో టిక్కెట్ ధరపై రూ. 800 వరకు పెంచింది. డిసెంబర్ 5 నుంచి 8వ తేదీ వరకు రూ. 200, ఆ తర్వాత కూడా టికెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం ఇచ్చింది. అయితే, ఈ సినిమా టిక్కెట్ రేట్లను భారీగా పెంచడంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.పుష్ప-2 సినిమాలో అల్లు అర్జున్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడిగా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాకు సుకుమార్ దర్శకుడుగా ఉన్నారు. డిసెంబర్ 5 న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు



**చండీఘడ్,నేటిధాత్రి:**

రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి



**తొర్రూరు (డివిజన్), నేటిధాత్రి:** డివిజన్ కేంద్రమైన తొర్రూరులో 30 పడకల తో కొనసాగుతున్న ప్రభుత్వ ఆస్పటల్ లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు తోరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీసం మంచినీరు, మూత్రశాల సౌకర్యం కూడా లేదని అన్నారు.అన్ని రకాల పరీక్షలు నిర్వహి స్తున్నామని పేరుతో కాలయాపన చేయ టం అవసరమగు మందులను అందు బాటులో ఉంచకపోవడం లాంటి సమ స్యలు పరిష్కరించాలని అన్నారు. ఏడు నెలల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ఆ ప్రయత్నాలు ఏవి కనిపించడం లేదని ఆయన అన్నారు. 100 పడకల హాస్పిట ల్ కు సంబంధించిన స్టాఫ్ నేడు వైద్య సేవలు అందించకుండా కాలయాపన చేయాల్సి వస్తుందని అన్నారు. పేద సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోయి వేలకు వేలు ఖర్చు చేస్తూ వైద్య సేవలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న అవకాశాలు ప్రజలకు దక్కకుండా సరికాదని అన్నారు. దీనిపైజిల్లా కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని తొర్రూరు 100 పడకల హాస్పిటల్ కి సంబంధించిన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని రంగయ్య అన్నారు. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్ మురళి నవీన్ తదితరులు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలి

▶▶ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:** ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను సాధించే విధంగాబాటలు వెయ్యాలి అని అన్నారు.మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అశ్వాపురం మండలం గొందిగూడెంగిరిజన సంక్షేమ బాలురపాఠశాల, వసతి గృహం,మణుగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, స్టోర్ రూమ్,మరుగుదొడ్లు, ల్యాబ్లు, వంటశాలలు స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. గొందిగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల లో మరుగుదొడ్లలో ట్యాప్ లు లీకేజీ ను గుర్తించిరిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.వంటశాలలో మధ్యాహ్న భోజన పథకం వసతి గృహంలో విద్యార్థులకు ఒకే చోట వేరువేరు పదార్థాలు వండటం గమనించిన ఆయన ఒకే చోట విద్యార్థులకు వేరువేరు పదార్థాలు వడ్డించడం సరికాదని అందరికీ ఒకే రకమైన భోజనం అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలో యంత్ర పరికరాలు పనిచేయకపోవడం, కట్టెల పొయ్యి మీదవండటం ఆయన గుర్తించి వెంటనే వంట పరికరాలని రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు. మణుగూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాల తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి తెలుగు మీడియం గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. కొంతమంది విద్యార్థులు కలెక్టర్, ఇంజనీర్ డాక్టర్ అవుతామనిఅన్నారు.ఇంజనీర్ డాక్టర్ చదవాలంటే తెలుగు మీడియం ఎందుకు ఎంచుకున్నారు అని ఆయన విద్యార్థులను అడిగారు. ఉన్నత చదువులు చదవాలంటే ఇంగ్లీష్ మీడియం ఇంగ్లీష్ లో పట్టు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించి వారి లక్ష్య సాధనకు బాటలు వేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మీటింగ్ నిర్వహించి పాఠశాలలో బైలింగ్ వెల్ విధానం, పాఠశాలల్లో సెమిస్టర్ పరీక్ష విధానం విద్యార్థుల్లో చదవడం వ్రాయడంలో నైపుణ్యం సాధించుటకు తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అనారోగ్యం పాలు అవ్వడాన్ని తెలంగాణ విద్యా కమిషన్ సీరియస్ గా తీసుకుందని,అదేవిధంగా రాష్ట్రంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడం లో భాగంగానే రాష్ట్రంలో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించుటకు గాను నూతన విద్యా విధానం అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోకుండా ప్రపంచవ్యాప్తంగా, ప్రవేట్ పాఠశాలల్లో,కార్పొరేట్ విద్యాసంస్థల అనుసరిస్తున్న విధానాన్ని పరిగణలోనికి తీసుకొని దీని ద్వారా రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్కలక్ష్యం అని అన్నారు. ఈ తనిఖీలలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దాసరి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి లెనినా, కేబీవీపీ అధికారిని అన్నామలై ఎంఈఓ స్వర్ణ జ్యోతి, హెడ్మాస్టర్ జి.నాగశ్రీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షులుగా కరుణాకర్



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం కేంద్రానికి చెందినఏగుర్ల కరుణాకర్ కి జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా వారు మాటాడుతూ జాతీయ బిసి సంక్షేమ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరశురాం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడుగా ఎగుర్ల కర్ణాకర్ నియమస్తూ ఉత్తర్వులు జరిచేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్ అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి అరుణ్ తేజ వేములవాడ మండల అధ్యక్షులు తిరుపతి తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి




**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లాలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి శాఖ సర్వసభ్య సమావేశం వంటేరు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రాజ భాను చంద్రప్రకాష్ రాష్ట్ర నాయకులు ఉప్పు సదాశివరావు మనోహర్ నాయక్ గౌరవ అధ్యక్షులు శ్రీ దేవా రాష్ట్ర కౌన్సిల్ మెంబర ప్రభాకర్ ఉప్పలయ్య హాజరైనారు ఈ సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై సాధించిన విజయాలపై రాష్ట్ర అధ్యక్షులు వివరించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలో నైట్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్ శాశ్వత అటెండర్ లేకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి నివేదించాలని ప్రధానోపాధ్యాయులు కోరినారు ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి ఆర్థిక కార్యదర్శి రఘుపతి సీనియర్ నాయకులు ప్రధానోపాధ్యాయులు సుమారు 65 మంది హాజరైనారు సమావేశానంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శంకరయ్య బండి రవీందర్ ని సత్కరించినారు జిల్లా శాఖ ఎన్నికలు అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఎన్నికల అధికారి శ్రీ మనోహర్ నాయక్ ఎన్నికల పరిశీలకులు ఉప్పు సదాశివరావు తెలిపారు జిల్లా శాఖ అధ్యక్షులుగా మండల రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ బాబు ఆర్థిక కార్యదర్శిగా రఘుపతి గౌరవాధ్యక్షులుగా దేవ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా శ్రీ కె ప్రసాద్ అన్నపూర్ణ ఎన్నికైనట్టు రాజ భాను చంద్ర ప్రకాష్ ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది తదనంతరం జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలకు సహకరించిన ప్రాథమిక సభ్యులకు సీనియర్ నాయకులకు రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# మనో వైకల్యం అవరోధం కాదు




◆ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. సాయి కుమార్:


**వరంగల్/హనుమకొండ, నేటిధాత్రి:** మనో వైకల్యం అవరోధం కాదని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్హా అన్నారు,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 03-12-2014 నాడు కాశిబుగ్గలోని మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ లోని దివ్యాంగులు మరియు వయో వృద్ధులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "న్యాయసేవాధికార చట్టం ప్రకారం దివ్యాంగులు అందరూ ఉచిత న్యాయ సహాయానికి అర్హులని వారికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సినియర్ సివిల్ జడ్జి ఎం.సాయి కుమార్ గారు అన్నారు.హాహా దివ్యాంగులకుహా వారి హక్కులను తెలుసుకోవాడానికి, సాధించుకోవడానికి న్యాయసేవాధికార సంస్థ ద్వారా న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వరంగ సంస్థలతో కలిసి న్యాయసేవాధికార సంస్థపని చేస్తుంది అన్నారు. దివ్యాంగులకు సేవలనందిస్తున్న సిబ్బందిని ప్రశంసించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పండ్లు, బిస్కేట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెూమ్ సిబ్బంది, మానసిక దివ్యాంగులుహా పాల్గొన్నారు.

# తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపులు



**డేస్క్, నేటిధాత్రి:** తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు హెచ్చరించి. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్దకు బాంబ్ డిస్పోజల్ టీమ్‌లను, డాగ్ స్క్వాడ్స్‌ను రంగంలోకి దింపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. తాజ్ మహల్‌ను పేల్చివేస్తామని బెదిరింపు ఇ-మెయిల్ వచ్చిందని ఆగ్రా డీసీపీ సూరజ్ రాయ్ తెలిపారు. ప్రస్తుతం పర్యాటకులను బయటకు పంపి.. పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అయితే, ఇ-మెయిల్ ఎవరు పంపారు? ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకు తాజ్ మహల్ వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులను గుర్తించలేదని పోలీసులు అధికారులు పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో ఉన్న తాజ్ మహల్ పర్యాటక విభాగానికి మంగళవారం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మేరకు అధికారులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. తాజ్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. బాంబు బెదిరింపు వట్టిదేనన్నారు. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, పోలీసుల బృందాలను రంగంలోకి దింపి తనిఖీలు నిర్వహించామని.. అనుమానాస్పద వస్తువులు దొరకలేదని అరీబ్ అహ్మద్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో బెదిరింపులు పెరిగిన విషయం తెలిసిందే. విమానాలు, విమానాశ్రయాలు, పాఠశాలలకు ఇటీవల వరుసగా బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ 13 వరకు దేశీయ విమానాయాన సంస్థలకు దాదాపు 1,143 బాంబు బెదిరింపులు వచ్చాయని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహెూల్ రాజ్యసభకు తెలిపారు. బెదిరింపులను కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# అయోధ్య రామాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న పెండింగ్ వర్క్స్



**డేస్క్, నేటిధాత్రి:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామ మందిరం సముదాయంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సూర్య మందిరం, గణేష్ మందిరం, శివ మందిరం, దుర్గా మందిరం, అన్నపూర్ణ మందిర్, హనుమాన్ మందిర్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఆలయ ట్రస్ట్ తాజాగా విడుదల చేసింది. కాగా, ఆలయ నిర్మాణాన్ని 2025 జూన్‌కు పూర్తి చేయాలని ముందుగా నిర్ణయించారు. కానీ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు సెప్టెంబర్ 2025 వరకు పూర్తి కానున్నట్లు కన్‌స్ట్రక్షన్ కమిటీ చైర్మెన్ న్రుపేంద్ర మిశ్రా ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. వర్కర్ల కొరత, బండల పని పూర్తి కాని నేపథ్యంలో.. ఆలయ శిఖర నిర్మాణంలో ఆలస్యం అవుతున్నట్లు చెప్పారు. సుమారు 200 మంది కార్మికులు షార్టేజ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 22న రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగిన ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని ట్రస్ట్ నిర్ణయించింది. అయితే, పౌష్ శుక్ల ద్వాదశి కారణంగా జనవరి 22న కాకుండా 11న ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**సిరిసిల్ల, (నేటిధాత్రి):** ఈరోజు సత్యసాయి సేవా సమితి సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి వారు నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన పోటీదారులకు బహుమతులను ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో అతిథులుగా మున్సిపల్ కమిషనర్ డి లావణ్య, టి.పి.సి.సి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు నేరళ్ల జాగీర్ శైలు శ్రీకాంత్ గౌడ్, చొప్పదండి లలిత ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతి రెడ్డి, డి డబ్ల్యు ఒ లక్ష్మీరాజ్యం పాల్గొనగా పుర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థల వారు సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యంకర్ శ్రీనివాస్, మరియు సభ్యులు శ్రీ సత్యసాయి సేవా సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు మరియు భక్తులు దివ్యాంగ సోదరులు పాల్గొన్నారు...

# మదనాపూర్ లో హాస్టల్ ను తనిఖీ చేసిన బిసి జె ఏ సి నాయకులు



**వనపర్తి, నెటిధాత్రి:** ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని బిసి పొలిటికల్ జెఎసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు. మంగళవారం మదనాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి, ప్రత్యేక అధికారి రేణుక సమక్షంలో వంటగది,వసతి విద్యార్థుల కువండిన కురాగాయలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చామన్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే మెస్ మరియు కాస్మొటిక్ చార్జీలు 40% పెంచిందన్నారు. ఇక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ప్రహరి గోడ లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడు, అంజన్న యాదవ్,రాఘవేందర్ గౌడ్,శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో ఘనంగా బెలూన్ డే సెలబ్రేషన్స్




**నస్పూర్,(మంచిర్యాల), నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ లోని శ్రీ కృష్ణ వేణి హై స్కూల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు బెలూన్స్ డే సెలబ్రేషన్ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా రంగు రంగల బెలూన్స్ లతో ఆట,పాట లతో ఆనందోత్సవంతో ఈ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బెలూన్ డే సెలబ్రేషన్ నిర్వహిస్తాము. వీటితోపాటు న్యూ ఇయర్ డే, రేను డే,ఫార్మర్ డే,బిస్కెట్ డే, వెజిటేబుల్ డే,వాటర్ డే,ఫుడ్ ఫెస్టివల్ డే,మరియు గ్రాయువేషన్ డే,వివిధ రకాల ఆక్టివిటీస్ నిర్వహించడం జరుగుతున్నది.ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు ఉత్సాహంగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాల్లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరుడు శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది

▶▶ ఎస్ టి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి



**తొర్రూరు (డివిజన్), నేటిధాత్రి:** మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని ఎస్ టి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శ్రీకాంతాచారి 14 వ వర్ధంతిని పురస్కరించుకొని హరిపిరాల ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలు మరవద్దు అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాసోజు శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. శ్రీకాంత్ చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారిని స్మరిస్తూ ఆయనకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఏం రవి, మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, ఆంజనేయులు, రాజు, చంద్ర ప్రకాష్, నిమ్మల రవి, మౌనిక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ ఎస్టిపిపి పిఈఎస్ కంపెనీ జిఏం ఆత్మహత్య



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లో పిఈఎస్ ఇంజనీర్స్ ప్రైవేట్ కంపెనీలో జిఎంగా విధులు నిర్వహిస్తున్న బొప్ప తిరుపతిరావు (56) ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ లోని ముస్తాబాద్ గ్రామానికి చెందిన తిరుపతిరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఒంటరి జీవితాన్ని భరించలేక ఎవరూ లేని సమయంలో తను ఉంటున్న నివాసంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఇంటి సమీపంలో ఉన్నవారు గమనించి పోలీసులకు సమాచారం అందజేయగా ఎస్సై శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే నా ఎమ్మెల్యే పదవి

- ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాను
- నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాను



**గంగాధర, నేటిధాత్రి:**
చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే నా ఎమ్మెల్యే పదవాని, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాం. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే సత్యం అన్నారు. ఎమ్మెల్యేగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సత్యం. పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని, చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయనున్న ఓటీలకు గతంలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు రెండుసార్లు ప్రారంభించి పనులను అసంపూర్తిగా వదిలేశారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించాము. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ల గా ఓటీల నిర్మాణం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారాన్నారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. వర్ధకాలపై ఓటీల నిర్మాణం పూర్తయితే చొప్పదండి నియోజకవర్గం లోని 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలోనే ప్రారంభిస్తాము. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలతో వెళ్లే వారికి అవసరమైన ట్రైనింగ్ ఇవ్వడానికి చొప్పదండి నియోజకవర్గం లో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా ఒప్పుకున్నారన్నారు. నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయిందని, రోడ్లను పునరుద్ధరించడానికి నిధులను మంజూరు చేయించడం జరిగింది. రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో మల్యాల నుండి కాచారం వరకురోడ్డు పనులకు శంకుస్థాపన చేశాము. గర్శకుర్తి నుండి కాసారం వరకు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మండలంలోని కోట్ల నరసింహులపల్లి, ముప్పిడి నరసయ్య పల్లి, కిష్టాపూర్, కోనాపూర్, మల్యాల నుండి గుడిపేట వరకు పనులు పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోంది. చొప్పదండి నియోజకవర్గం లోని రైతాంగానికి 250 కోట్ల రుణమాఫీ జరిగిందని, సాంకేతిక కారణాలు ఉంటే తప్ప ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. గత బీఆర్ఎస్ బిజెపి పాలనలో వెయ్యి రూపాయలకు పెంచిన సిలిండర్ ధరను తగ్గించి 500 కే మా ప్రభుత్వం ఇస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందజేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్యం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నిరజ, చొప్పదండి,రామడుగు, బోయినపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్తూరి మహేష్, బొమ్మరవేణి తిరుమల, బోయిని ఎల్లేష్ యాదవ్, చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే అశోక్ ,ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పురుమల్ల మనోహర్, చిలువేరి నారాయణ, దొంగ ఆనంద రెడ్డి, వన్నెల రమణారెడ్డి, పుల్కం నరసయ్య, బండపల్లి యాదగిరి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సత్తు కనకయ్య, రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రుద్ర మల్లేశం, తోట మల్లారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, తోట కరుణాకర్, వేముల భాస్కర్, తోట సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**చిట్యాల, నేటిధాత్రి:**
చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సెంటర్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భవిత సెంటర్ ఐఈఆర్పి(ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్) సంద మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘుపతి అతిథిగా హాజరయ్యారు. వివిధ వైకల్యాలు గల దివ్యాంగుల పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..దివ్యాంగులు పట్ల ప్రేమ, అనురాగం, శ్రద్ధ, ప్రోత్సాహం ఉంచాలని అన్నారు. విద్యార్థులు అవయవలోపాన్ని మరచి, స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, పిడి సాంబమూర్తి, ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బండారి సదయ్య, స్పెషల్ ఎడ్యుకేటర్ రాజేష్, కళావతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి (సి) గ్రామానికి చెందిన నద్దునూరి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం రోజు రాత్రి అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను కమిటీ నాయకులు ,మరియు కాలనీ వాసులు పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాపం తెలియజేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం 2200 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ కాలనీ లో ఎవరు చనిపోయిన వారి కుటుంబాలకు ఇలాగే ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. మృతుని కుటుంబాన్నీ పరామర్శించిన వారిలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య,అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ ముఖ్య సలహా దారులు దూడపాక సాంబయ్య, అంబేద్కర్ అభివృద్ధి కమిటీ సభ్యులు కనకం తిరుపతి పుల్యాల సురేష్,లద్దునూరి ప్రభు, పుల్ల సదయ్య,కుమార్, దేవేందర్ శ్రీకాంత్ ,కాలనీ పెద్దలు కనకం రాజయ్య, పుల్ల మల్లయ్య, పుల్ల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు..

# వ్యాపారుల పంట పండించిన ఉక్రెయిన్, గాజా యుద్ధాలు!



**డేస్క్, న్యూఢిల్లీ:**
ఆసియా ఖండంలో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్, గాజాలో యుద్ధాలు ఆయుధ వ్యాపారుల పంట పండించాయి. ఈ సాయుధ ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియా, రష్యాలోని ఆయుధ ఉత్పత్తిదారులు భారీగా లాభాలు ఆర్జించారని ఓ నివేదిక పేర్కొంది. గత ఏడాది ప్రపంచంలోని 100 భారీ ఆయుధ కంపెనీలు సుమారు రూ.53 లక్షల కోట్ల (632 బిలియన్లు) విలువైన ఆయుధాలను విక్రయించాయని స్టాక్‌హెూం ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రీ) వెల్లడించింది. రెండేండ్ల క్రితం (2022) ఒక్కసారిగా డిమాండ్ పెరిగినప్పటికీ దానిని అందుకోవడంలో ఆయుధ కంపెనీలు విఫలమవడంతో వాటి ఆదాయం తగ్గిందని, అయితే గత ఏడాది ఉత్పత్తిని పెంచడం ద్వారా లాభాలు అందుకున్నాయని ఆ నివేదిక వివరించింది. ఈ వంద భారీ ఆయుధ కంపెనీల చరిత్రలోనే మొదటిసారిగా అవి గత ఏడాది రూ.8,470 కోట్ల మేరకు అధిక అమ్మకాలు చేశాయని ఆ నివేదిక తెలిపింది. ఈ ఏడాదితోపాటు వచ్చే ఏడాది కూడా డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నదని భావిస్తున్న ఆయుధ కంపెనీలు సిబ్బందిని భర్తీ చేసుకొనే ప్రక్రియను మరింత వేగవంతం చేశాయని సిప్రీ సంస్థకు చెందిన పరిశోధకుడు లారెన్జో స్కరాజాటో తెలిపారు. గాజా, ఉక్రెయిన్ యుద్ధ అవసరాలను తీర్చడంలో చిన్న ఆయుధ కంపెనీలు ప్రభావవంతంగా పనిచేశాయని పేర్కొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత




**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి (సి) గ్రామానికి చెందిన నద్దునూరి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం రోజు రాత్రి అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను కమిటీ నాయకులు ,మరియు కాలనీ వాసులు పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాపం తెలియజేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం 2200 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ కాలనీ లో ఎవరు చనిపోయిన వారి కుటుంబాలకు ఇలాగే ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. మృతుని కుటుంబాన్నీ పరామర్శించిన వారిలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య,అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ ముఖ్య సలహా దారులు దూడపాక సాంబయ్య, అంబేద్కర్ అభివృద్ధి కమిటీ సభ్యులు కనకం తిరుపతి పుల్యాల సురేష్,లద్దునూరి ప్రభు, పుల్ల సదయ్య,కుమార్, దేవేందర్ శ్రీకాంత్ ,కాలనీ పెద్దలు కనకం రాజయ్య, పుల్ల మల్లయ్య, పుల్ల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు..

# అప్పటిలోపు వారిని విడుదల చేయకపోతే




**డేస్క్, నేటిధాత్రి:** ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హమాస్‌కు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టకముందే హమాస్ ఉగ్రవాద సంస్థ చెరలో ఉన్న బందీలను విడిచిపెట్టాలని అల్టిమేటం జారీ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న బాధ్యతలు స్వీకరిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఈలోపు బందీలను విడుదల చేయాలని తేల్చి చెప్పారు. లేదంటూ నరకం చూస్తారని, గతంలో ఎన్నడూ చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు. కాగా, గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో వెయ్యిమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాడి అనంతరం దాదాపు 200 మందికిపైగా ప్రజలను హమాస్ బంధించి గాజాలోకి తీసుకెళ్లింది. ఆ తర్వాత తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం సందర్భంగా కొందరిని విడుదల చేసింది. బంధీల్లో కొందరు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 51 మంది సజీవంగా ఉన్నారు. బందీలకు సంబంధించిన వీడియో హమాస్ మిలిటరీ విభాగం ఇటీవలే విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో అమెరికా ఇజ్రాయెల్ జాతీయుడైన 20 ఏళ్ల ఎడాన్ అలెగ్జాండర్ మాట్లాడుతూ.. మమ్మల్ని హమాస్ చెర నుంచి త్వరగా విడిపించండి అంటూ వేడుకుంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ వీడియోపై ట్రంప్ పై విధంగా స్పందించారు.

# ఉక్రెయిన్‌కు అణ్వాయుధాలను ఇవ్వం



**వాషింగ్టన్, నేటిధాత్రి:**
రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు అణ్వాయుధాలను ఇవ్వబోమని అమెరికా తేల్చిచెప్పింది. సోవియట్ యూనియన్ పతనానంతరం ఉక్రెయిన్ వదులుకున్న అణ్వాయుధాలను తిరిగి ఇచ్చే ప్రసక్తే లేదని 'వైట్ హౌస్' స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్ష పదవి నుంచి దిగిపోయే ముందు ఉక్రెయిన్‌కు అణ్వాయుధాలు ఇవ్వాలని కొందరు అధికారులు బైడెన్‌కు సూచించినట్టు వచ్చిన వార్తా కథనంపై 'వైట్ హౌస్' జాతీయ భద్రతా సలహాదారు ఈ ప్రకటన చేశారు.

# ఐదుగురు వైద్య విద్యార్థులు మృతి



**డేస్క్, నేటిధాత్రి:**
కేరళ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు మెడికల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అలప్పుజ జిల్లాలో సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వందనం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు గురువాయూర్ నుంచి కాయంకులంకు కారులో బయల్దేరారు. మార్గం మధ్యలో వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కేఎస్ఆర్టీసీ బస్సును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగతా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మిగతా ఇద్దరిని అలప్పుజ జిల్లా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను మహమ్మద్, ముహసిన్, ఇబ్రహీం, దేవానంద్, శ్రీదీప్‌లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో బస్సులోని నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# భూమి కంటే చంద్రుడే 'స్పీడ్'

- చందమామపై వేగంగా గడుస్తున్న సమయం



**న్యూయార్క్, నేటిధాత్రి:**
భూమితో పోల్చినప్పుడు చంద్రుడిపై సమయం వేగంగా గడుస్తున్నదని అమెరికా శాస్త్రవేత్తలు చెప్తున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్స్ అండ్ టెక్నాలజీ భౌతిక శాస్త్రవేత్తలు బిజునాథ్ పట్ల, నీల్ అశ్బీ చంద్రుడిపై సమయాన్ని గుర్తించేందుకు ఒక అధ్యయనం జరిపారు. ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాధారణ సాపేక్ష సిద్ధాంతం ఆధారంగా జరిగిన ఈ స్టడీ వివరాలు 'ఆస్ట్రోనామికల్ జర్నల్'లో ప్రచురితమయ్యాయి. సాధారణ సాపేక్ష సిద్ధాంతం ప్రకారం ప్రామాణిక గడియారం రేటు దాని స్థానంలో ఉన్న గురుత్వాకర్షణ, సాపేక్ష చలనం ద్వారా ప్రభావితమవుతుంది. ఈ లెక్కన భూమి కంటే చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి తక్కువగా ఉన్నందున చంద్రుడిపై కాలం వేగంగా గడుస్తున్నదని వీరు తేల్చారు. భూమితో పోలిస్తే చంద్రుడిపై రోజుకు 56 మైక్రో సెకన్లు వేగంగా గడియారం నడుస్తున్నట్టు పేర్కొన్నారు. తమ అధ్యయనం కోఆర్డినేటెడ్ లూనార్ టైమ్‌ను ఏర్పాటు చేసేందుకు వీలు కల్పిస్తుందన్నారు. 56 మైక్రో సెకన్లు చిన్న విషయమైనా, చంద్రుడిపైకి ప్రయోగాలు జరిపేందుకు కీలకమైన నావిగేషన్ విషయంలో చాలా ముఖ్యమైనదని చెప్పారు.







## ఓటీటీలోకి సూర్య కంగువ.. స్ట్రీమింగ్ టైం ఫిక్సయినట్టే..!


కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం కంగువ . శివ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రంగా వచ్చిన ఈ మూవీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్య సినిమాగా విడుదలైంది. నవంబర్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంతోపాటు వివిధ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా కంగువ డిజిటల్ స్ట్రీమింగ్‌కు సంబంధించిన న్యూస్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో కంగువ డిసెంబర్ 12న ప్రీమియర్ కానుంది. అంటే థియేటర్లలోకి వచ్చిన నెల రోజులకు ఓటీటీలోకి రాబోతుందన్నమాట. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే థియేటర్లలో మిస్సయిన ప్రేక్షకులు కంగువను ఇక ఓటీటీలో చూసేయొచ్చన్నమాట. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కించాయి. ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.




# పుష్ప 2 క్లియర్ ప్రూఫ్

రాం గోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న చిత్రం ‘శారీ’. సైకలాజికల్ థ్రిల్లర్ రాబోతున్న ఈ చిత్రానికి గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహిస్తున్నాడు. రవి వర్మ నిర్మిస్తుండగా.. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న నేపథ్యంలో సినిమాపై క్రేజ్ రోజురోజుకీ పెరిగిపోతుంది. వర్మ అంటే పబ్లిసిటీకి కేరాఫ్ అడ్రస్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా పుష్ప 2 ఫీవర్‌ను క్యాష్ చేసుకుంటూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు వర్మ. పుష్ప 2 ది రూల్‌కు వస్తున్న మెగా క్రేజ్.. అల్లు కొత్త మెగా అని చెప్పే క్లియర్ ప్రూఫ్. హే అల్లు అర్జున్ నువ్వు బాహుబలివి కాదు.. కానీ స్టార్ల మెగాబలివి.. అంటూ కండలు తిరిగిన చేతి ఎమోజీని ఎక్స్‌లో ట్వీట్ చేశాడు వర్మ . ఇప్పుడు వర్మ చేసిన ఈ ట్వీట్ అందరి అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది.

# నియంత రాజ్యం



కన్నడ అగ్ర నటుడు ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న పీరియాడిక్ ఫాంటసీ చిత్రం ‘యూఐ’. జి.మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మాతలు. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం గ్లింప్స్‌ను విడుదల చేశారు. 2040లో కథ జరుగుతున్నట్లు గ్లింప్స్‌లో చూపించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధం వల్ల సమాజంలో ఓ ఘర్షణాపూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. ఈ అస్తవ్యస్త పరిస్థితుల్లో ఎంట్రీ ఇచ్చిన హీరో ఉపేంద్ర నియంతగా కనిపించారు. ఏమాత్రం జాలి, దయ లేకుండా వ్యవహరిస్తూ ప్రజల్ని తన నియంత్రణలో ఉంచుకునే వ్యక్తిగా ఆయన పాత్ర సాగింది. విజువల్స్, అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలిచింది. రీష్మా నానయ్య, మురళీశర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య తదితరులు ఈ చిత్రలో నటించారు.




# సిల్క్‌స్మిత బయోపిక్

స్వర్గీయ నటి, ప్రఖ్యాత నాట్యతార సిల్క్‌స్మిత బయోపిక్ తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. ‘సిల్క్‌స్మిత క్వీన్ ఆఫ్ ది సౌత్’ అనేది టైటిల్. సినిమాస్ పతాకంపై ఎస్.బి.విజయ్ అమృతరాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జయరామ్ శంకరన్ దర్శకుడు. ఈ అఫీషియల్ బయోపిక్‌లో సిల్క్‌స్మితగా చంద్రిక రవి కనిపించనున్నారు. సిల్క్‌స్మిత పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటనతోపాటు ఓ ప్రత్యేకమైన వీడియోను మేకర్స్ విడుదల చేశారు. బాలీవుడ్ ‘డర్టీ పిక్చర్’ చిత్రం సిల్క్‌స్మిత బయోపిక్‌గా అప్పట్లో ప్రచారం జరిగింది. ఆమె జీవితానికి సంబంధించిన కొన్ని అంశాలను ఆ సినిమాలో పొందుపరిచడంతో సినిమాపై మంచి హైప్ ఏర్పడి భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు రాబోతున్న ‘సిల్క్‌స్మిత %-% క్వీన్ ఆఫ్ ది సౌత్’ చిత్రం సిల్క్ స్మిత అధిరారిక బయోపిక్ కావడం గమనార్హం. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా షూటింగ్ మొదలుకానుంది.

# శివాజీ మహారాజ్‌గా కాంతార హీరో..

కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.




# నేను చేసిన అతిపెద్ద తప్పు అదే..



హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ రీసెంట్‌గా గాయపడిన విషయం తెలిసిందే. అయితే.. ఆమె గాయానికి గల కారణం మాత్రం ఎవరికీ తెలీదు. రీసెంట్‌గా ఈ విషయంపై రకుల్ స్పందించింది. తానెందుకు గాయపడిందో ఓ ఇంటర్వ్యూలో వివరంగా చెప్పింది. ‘అది అక్టోబర్ 5. ఎప్పట్లాగే ఉదయం జిమ్‌కి వెళ్లాను. 80 కేజీలు లిఫ్ట్ చేశాను. ఉన్నట్టుండి వెన్నులో నొప్పి మొదలైంది. జిమ్‌లో ఇలాంటి నొప్పులు సహజం. అందుకే పట్టించుకోలేదు. ఇంటికెళ్లి, రెడీ అయ్యి షూటింగ్‌కి వెళ్లిపోయాను. నేను చేసిన అతిపెద్ద తప్పు అదే. షూటింగ్ ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చాక, నొప్పి అధికమైంది. వంగలేకపోయాను. చివరకు దుస్తులు కూడా మార్చుకోలేకపోయాను. జిమ్‌కి వెళ్లడం ఆపితే తగ్గిపోతుందిలే అనుకొని నాలుగురోజులు జిమ్‌కి గ్యాప్ ఇచ్చాను. నాలుగోరోజు నడుము కింద భాగం మొద్దుబారిపోయింది. బీపీ కూడా డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి స్పృహ కోల్పోయాను. ఇంట్లో వాళ్లు హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. జిమ్ చేసేవాళ్లు వెన్ను నొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు. అది లైఫ్‌నే ప్రమాదంలో పడేసే ఛాన్సుంది. ఏదేమైనా ప్రస్తుతమైతే నా ఆరోగ్యం కుదుటపడింది. నేను బాగానే ఉన్నాను’ అంటూ చెప్పుకొచ్చింది రకుల్.

# రోజూ పెసలను నానబెట్టి తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే పోషకాలు అన్నీ ఒకే ఆహార పదార్థంలో లభించవు. ఇందుకు గాను మనం వేర్వేరు ఆహారాలను రోజూ తినాలి. కానీ కొన్ని రకాల ఫుడ్స్‌లో మాత్రం పోషకాలు దాదాపుగా అన్నీ మనకు లభిస్తాయి. అవి చాలా తక్కువగా ఉంటాయి. అలాంటి వాటిల్లో పెసలు కూడా ఒకటి. పెసలలో అనేక పోషకాలు ఉంటాయి. మన శరీరానికి కావల్సిన పోషకాలు అన్నీ దాదాపుగా వీటిల్లో ఉంటాయి. అందువల్ల పెసలను రోజూ తినాలి. పెసలు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిని రోజూ నానబెట్టి తింటే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

## రక్తం తయారవుతుంది..

పెసలను రోజూ ఒక కప్పు మోతాదులో నానబెట్టి తింటుండాలి. దీని వల్ల రక్తం బాగా తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా మహిళలకు పెసలు బాగా మేలు చేస్తాయి. వారికి నెలసరి సమయంలో లేదా డెలివరీ అయినప్పుడు రక్తం బాగా పోతుంది. కానీ పెసలను ఆహారంగా తీసుకుంటే కోల్పోయిన రక్తాన్ని మళ్లీ పొందవచ్చు. ఇక పెసలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు.

## బీపీ..

పెసలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. షుగర్ అధికంగా ఉన్నవారు రోజూ పెసలను తింటుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. పెసలను తినడం వల్ల ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. దీని వల్ల పుట్టబోయే పిల్లల్లో నాడీ సంబంధ లోపాలు రాకుండా చూసుకోవచ్చు. పెసలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి కనుక వీటిని మనం రోజూ తింటే మనకు దాదాపుగా అన్ని పోషకాలు లభిస్తాయి.

## నాన్‌వెజ్ తినలేని వారు..

పెసలలో వృక్ష సంబంధమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. నాన్‌వెజ్ తినలేని వారికి ఇవి అద్భుతమైన ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో కండరాల మరమ్మత్తు జరుగుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పెసలలో అనేక రకాల బి విటమిన్లతోపాటు ఐరన్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని రోజూ ఉదయం తింటే మంచిది. దీంతో రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. పెసలలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా అజీర్తి, గ్యాస్ ,మలబద్ధకం ఉండవు. పెసలలో ఫైటిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇలా పెసలను రోజూ నానబెట్టి తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

# గర్భధారణకు ముందే పరీక్షలు



చాలామంది గర్భం ధరించాక డాక్టర్‌ని సంప్రదిస్తారు. తొలి నుంచీ వైద్యుల పర్యవేక్షణ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు భావిస్తారు. నిజానికి పండంటి బిడ్డ పుట్టాలనుకునే వాళ్లు గర్భధారణకు ముందే డాక్టర్‌ను సంప్రదించాలి. దానివల్ల వాళ్ల ఆరోగ్యాన్నిపరిశీలించి, రాబోయే సమస్యల్ని ముందుగానే నిలువరించి, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండేలా సంరక్షణ చేయగలుగుతాం. అసలు పెండ్లికి ముందే డాక్టర్‌ని సంప్రదించడం అన్నది మరింత మంచి నిర్ణయం. ఇలా చేయడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి.అవి తెలుసుకుంటే, ప్రతి జంటా ఆనందంగా అమ్మానాన్నలు అవ్వొచ్చు.

ఒక జంట%ొ% ముఖ్యంగా, చుట్టాలు, రక్త సంబంధీకులు పెండ్లి చేసుకోవాలి అనుకున్నప్పుడే డాక్టర్‌ని సంప్రదించడం అన్నది తెలివైన పని. ఇద్దరి రక్తగ్రూపులు, వాళ్లకున్న ఇబ్బందులను ముందుగానే పరీక్షించి ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనివ్వగలరా లేదా అన్నది చెప్పే వీలుంటుంది.

కొంతమందికి తోబుట్టువుల్లో ఆటిజం, డౌన్‌సిండ్రోమ్‌లాంటి లక్షణాలు ఉంటాయి. అలాంటి వాళ్లు గర్భం ధరించాక వచ్చి, బిడ్డకు ఆ వ్యాధి వచ్చే అవకాశం ఉందా అని అడుగుతుంటారు. అదే ముందుగా తెలిస్తే జన్యు పరీక్షలు జరపొచ్చు. ముందుగా సంప్రదించడం వల్ల డాక్టర్లు ఫ్యామిలీ హిస్టరీ తెలుసుకుని దాన్ని బట్టి పరీక్షలు, సూచనలు చేసే అవకాశం ఉంటుంది.

గర్భధారణకు ముందే వైద్యుల్ని సంప్రదిస్తే అవసరం అనుకుంటే క్యారియర్ జీన్స్ పరీక్షలు చేస్తారు. అంటే తల్లిదండ్రుల ద్వారా పిల్లలకు ఎలాంటి వ్యాధులు బదిలీ అయ్యే అవకాశం ఉన్నదో పరీక్షిస్తారు. ఈ పరీక్షల వల్ల కొన్ని సందర్భాల్లో వాటిని అరికట్టే అవకాశం ఉంటుంది. మరికొన్ని రకాల వ్యాధుల రిస్క్‌ని అంచనా వేసుకుని ప్రెగ్నెన్సీ విషయంలో నిర్ణయం తీసుకునే వెసులుబాటు ఉంటుంది.


రక్త గ్రూపుల్లో ఆర్‌హెచ్ అని ఒక ప్రత్యేక రకం ఉంటుంది. భార్యాభర్తల్లో భార్యది ఆర్‌హెచ్ నెగెటివ్ అయ్యి, భర్తది ఆర్‌హెచ్ పాజిటివ్ అయితే తప్పకుండా ఆర్‌హెచ్ పాజిటివ్ పిల్లలే పుడతారు. అయితే ప్రెగ్నెన్సీ సమయంలో కానీ, డెలివరీ సమయంలోకానీ తల్లీబిడ్డల రక్తం కలిస్తే తల్లి శరీరం ఆర్‌హెచ్ పాజిటివ్‌కి యాంటీబాడీస్‌ను ఏర్పరచుకుంటుంది. అలాంటప్పుడు తర్వాతి ప్రెగ్నెన్సీలో బిడ్డకు తల్లి నుంచి రక్తం అందడం కష్టం అవుతుంది. అంటే బిడ్డకు కామెర్లు రావడం, మెదడుకు సంబంధించిన సమస్యలు ఏర్పడటం జరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే ముందుగా పరీక్షలు చేసి%ొ% డెలివరీ తర్వాత తల్లికి యాంటీ డీ ఇమ్యునోగ్లోబ్యులిన్ అనే ఇంజెక్షన్ ఇవ్వాలి. అలాంటప్పుడు రక్త సమస్యను రెండో ప్రెగ్నెన్సీ అప్పుడు నిలువరించగలం. లేకపోతే రెండో బిడ్డ పుట్టడం, పుట్టినా ఆరోగ్యంగా ఉండటం రెండూ కష్టమే.

తలసేమియా పరీక్ష కూడా ప్రెగ్నెన్సీకి ముందుగానే చేస్తాం. ఒక రకంగా చెప్పాలంటే పెండ్లికి ముందుగానే చేయించుకోవడం ఇంకా మేలు. తలసేమియా మైనర్, మేజర్ అని ఉంటాయి. తల్లిదండ్రులు ఇద్దరూ మైనర్ అయితే బిడ్డకి మేజర్ వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. అలాంటప్పుడు గర్భంలోనే బిడ్డకు ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇద్దరికీ మేజర్ ఉన్నా పిల్లలకు వచ్చే అవకాశాలు అధికమే. కానీ ఈ తలసేమియా బిడ్డకు వచ్చిందా లేదా అన్నది పుట్టిన మూడు నెలల తర్వాత మాత్రమే తేల్చగలం. ఇలా కాకుండా ఉండేందుకు, ప్రెగ్నెన్సీ సమయంలోనే ఎన్ఐపీటీ (నాన్ ఇన్‌వేసివ్ ప్రినేటల్ టెస్టింగ్) అని చేస్తాం. ఈ పరీక్ష ద్వారా బిడ్డ పరిస్థితిని కడుపులోనే అంచనా వేసే అవకాశం ఉంటుంది. అప్పుడు గర్భం కొనసాగించాలా వద్దా అన్నది నిర్ణయించుకోవచ్చు.

కొందరిలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు ముందుగా మందులు వాడి, ఆహారమార్పులు చేసి సరిచేయొచ్చు. కొందరు రక్తహీనతతో బాధపడుతుంటారు. వాళ్లకు కూడా ముందు సంప్రదించడం వల్ల మేలు జరుగుతుంది.

బరువు అధికంగా ఉన్నవాళ్లకైతే ప్రెగ్నెన్సీలో షుగర్, బీపీలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి బరువు అదుపు చేసుకున్నాక బిడ్డను ప్లాన్ చేసుకొమ్మని సలహా ఇస్తాం. దాని ద్వారా తల్లీబిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి పండంటి బిడ్డ కావాలంటే డాక్టర్‌ని ముందస్తుగా సంప్రదించడం ఎంతో అవసరం.

డాక్టర్ పి. బాలాంబ
సీనియర్ గైనకాలజిస్ట్



# ఆర్గానిక్ ఫుడ్స్ ఆరోగ్యానికి మేలు?




ఇటీవల కాలంలో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ, ఇందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెరిగింది. ఫలితంగా ఆర్గానిక్ ఫుడ్స్‌కు డిమాండ్ కూడా పెరుగుతోంది. అయితే, ఈ ఆహారాల విషయంలో ఇప్పటికీ ప్రజల్లో కొంత అవగాహనా రాహిత్యం ఉంది. ఇవి సాధారణ కాయగూరలకంటే మెరుగైనవేనా? నిజంగానే ఆరోగ్యానికి మేలు చేస్తాయా? అని కొందరు సందేహిస్తుంటారు. మరి ఆర్గానిక్ ఫుడ్స్ అంటే ఏంటో, వీటితో కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం

## ఏమిటీ ఆర్గానిక్ ఫుడ్స్?

క్రిమిసంహారకాలు, ఎరువులు, జన్యుమార్పిడి విధానాలు లేకుండా పెంచిన వ్యవసాయ ఉత్పత్తులను ఆర్గానిక్ ఫుడ్స్ అంటారు. వీటిని పెంచేందుకు సుస్థిర వ్యవసాయ విధానాలు, సహజసిద్ధమైన పద్ధతులు అవలంబిస్తారని వైద్యులు చెబుతున్నారు. సహజసిద్ధమైన పద్ధతుల్లో చీడపీడలు సోకకుండా చూస్తారు. పర్యావరణానికి హానికలగని వ్యవసాయ విధానాలను అనుసరిస్తారు. అయితే, నేచురల్ ఫుడ్స్, ఆర్గానిక్ ఫుడ్స్ మధ్య తేడాను తెలుసుకోవాలని కూడా నిపుణులు చెబుతున్నారు. నేచుల్ ఫుడ్స్ అంటే కృత్రిమ రంగులు, రుచులు, లేదా ప్రిజర్వేటివ్స్ వాడనివని అర్థం. ఇక ఆర్గానిక్ కాయగూరలు, ధాన్యం, పప్పులను మాత్రం పూర్తి పర్యావరణహిత పద్ధతుల్లో, క్రిమిసంహారకాలు వాడకుండా పెంచుతారు.


## ఆర్గానిక్ ఫుడ్స్‌తో ప్రయోజనాలు

ఆర్గానిక్ ఫుడ్స్‌లో యాంటీఆక్సిడెంట్స్, కొన్ని మినరల్స్, విటమిన్లు సాధారణ ఫుడ్స్‌లో కంటే కొంత ఎక్కువగానే ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అయితే ఇదేమీ భారీ వ్యత్యాసం కాదని అంటున్నారు. ఉదాహరణకు విటమిన్ సీకి సంబంధించి వీటి మధ్య తేడా స్వల్పంగానే ఉంటుంది. మినరల్స్ స్థాయిల్లో కూడా స్వల్ప వ్యత్యాసమే ఉంటాయి. అయితే, సాధారణ ఫుడ్స్ ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయని, ఆర్గానిక్ ఫుడ్స్‌ను స్థానికంగానే వినియోగిస్తారు కాబట్టి అవి తాజాగా ఉండే అవకాశాలు ఎక్కువని చెబుతున్నారు. ఇక, ఆర్గానిక్ ఫుడ్స్‌లో క్రిమిసంహారకాలు లేకపోవడం అతిపెద్ద ప్రయోజనమని కొందరు వైద్యులు చెప్పే మాట. కానీ, వీటిల్లో ప్రిజర్వేటివ్స్ ఉండకపోవడంతో త్వరగా పాడయ్యే అవకాశాలు ఎక్కువ. వీటి ధర కూడా ఎక్కువగా ఉండటంతో అల్పాదాయ వర్గాలు ఆర్గానిక్ ఫుడ్స్ జోలికి వెళ్లవు.

ఆర్గానిక్ ఫుడ్స్‌లో క్రిమిసంహారకాలు, ప్రిజర్వేటివ్స్ లేని కారణంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. కానీ, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సాధారణ ఆహారపదార్థాలతో కూడా అదే స్థాయి ప్రయోజనాలు పొందొచ్చని భరోసా ఇస్తున్నారు. ముఖ్యంగా పెచ్చులతో పాటు తినేటప్పుడు ఆర్గానిక్ కాయగూరలు ఎంచుకుంటే మంచి ఫలితం ఉంటుందట. మిగతా ఆహారాలు సాధారణమైవే తీసుకుంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదని భరోసా ఇస్తున్నారు.

ఇక ఆర్గానిక్ ఫుడ్స్ వైపు మళ్లాలనుకుంటున్న వారు ఇండియా ఆర్గానిక్, యూఎస్‌డీఏ, జైవిక్ భారత్ వంటి ధ్రువీకరణ లేబుల్స్ ఉన్న ఉత్పత్తులనే ఎంచుకోవాలి. లేకపోతే నకిలీ ఉత్పత్తుల బారిన పడి మోసపోవాల్సి రావచ్చు. కాబట్టి, అన్ని అంశాలు పరిగణలోకి తీసుకున్నాకే ఈ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఉదయాన్నే పసుపు నీళ్లు తాగితే కలిగే ప్రయోజనాలు!



ఇంటర్నెట్ డెస్క్: భారతీయ వంటకాల్లో ముఖ్య భాగమైన పసుపునకు ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. క్యాన్సర్‌ను అడ్డుకోవడం మొదలు బరువు నియంత్రణలో ఉంచడం వరకూ పసుపుతో అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. అయితే, ఉదయాన్నే పసుపు నీరు తాగితే ఆరోగ్యానికి పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఉదయాన్నే పసుపు నీరుతో కలిగే ప్రయోజనాలు ఏవంటే..

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇన్ఫెక్షన్ల బారిన పడ్డప్పుడూ లేదా గాయాలైనప్పుడు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ జనిస్తుంది. ఇది సహజసిద్ధమైన రక్షణ ప్రక్రియ. అయితే సుదీర్ఘకాలం శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ కొనసాగితే అది చివరకు ఆర్థ్రైటిస్, గుండెజబ్బులు, డయాబెటీస్ వంటి వ్యాధులకు దారి తీస్తుంది. కానీ పసుపులో ఉండే కుకుర్మిన్ రసాయనం ఈ ఇన్‌ఫ్లమేషన్‌ను అడ్డుకుని శరీరానికి స్వస్థత చేకూరుస్తుంది. కాబట్టి రోజూ ఉదయాన్నే పసుపు నీరు తాగితే ఈ సమస్యలన్నీ తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు.

పసుపు నీటితో రోగ నిరోధక శక్తి కూడా బలోపేతమవుతుంది. ముఖ్యంగా శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ను పసుపు నిర్వీర్యం చేస్తుంది. ఫ్రీరాడికల్స్ రోగనిరోధకశక్తికి హానికరం. కాబట్టి, పసుపుతో ఫ్రీరాడికల్స్ బెడద తొలగి రోగనిరోధక శక్తి బలోపేతం అవుతుంది. ఇన్‌ఫెక్షన్లను అడ్డుకునే సామర్థ్యం ఇనుమడిస్తుంది.

పసుపుతో జీర్ణవ్యవస్థకూ మేలు కలుగుతుంది. కడుపుబ్బరం, గ్యాస్, అరుగుదల లోపాలకు పసుపు చక్కని పరిష్కారం. పసుపు నీటితో ఇరిటబుల్ బోవెల్ సిండ్రోమ్ వంటి ఉదర సంబంధిత సమస్యలు తొలగిపోతాయని ఇప్పటికే పలు అధ్యయనాలు తేల్చాయి.

ఉదయాన్నే పసుపు నీరు తాగడంతో శరీరంలోని విషతుల్యాలన్నీ తొలగిపోతాయి. దీంతో, లివర్ పనితీరు మెరుగవుతుంది. రక్తంలోని మలినాలన్నీ తొలగిపోవడంతో లివర్‌పై ఒత్తిడి తగ్గుతుంది.

బరువు తగ్గాలనుకుంటున్న వారికీ పసుపు నీటితో లక్ష్యం నెరవేరుతుంది. పసుపులోని కుకుర్మిన్ శరీరంలోని కొవ్వు నిల్వలు కలిగిపోయేలా చేస్తుంది. అంతేకాకుండా, కొత్తగా కొవ్వు పేరుకోకుండా కూడా అడ్డుకుంటుంది. కొవ్వుల వినియోగానికి సంబంధించిన జీవక్రియలను నియంత్రిస్తూ బరువు అదుపులో ఉండేలా చేస్తుంది.

గాయాలకు చికిత్సగా పసుపు వాడటం మనందరికీ తెలిసింది. చర్మంపై మచ్చలు, మొటిమలు వంటివి తొలగించడంలో కూడా పసుపు ఉపయోగపడుతుంది. సోరియాసిస్, ఎగ్జిమా వంటి చర్మ సమస్య నుంచి పసుపుతో ఉపశమనం కలుగుతుంది. పసుపును ఒంటికి రాసుకోవడంతో పాటు ఉదయాన్నే పసుపు నీళ్లు తాగితే చర్మంలోని మలినాలన్నీ తొలగిపోయి చర్మకాంతి ఇనుమడిస్తుంది. యవ్వనంగా కనిపిస్తుంది.

ఇక డయాబెటీస్ రోగులకు పసుపు దివ్యౌషధం అని నిపుణులు చెబుతున్నారు. రోజూ పసుపు నీరు తాగితే డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా వరకూ తగ్గిపోతాయని నిపుణులు చెబుతున్నారు. పసుపు.. రక్తంలోని చక్కెర నిల్వలు స్థిరంగా ఉండేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# ఈ 5 రకాల సీడ్స్‌ను కచ్చితంగా తరచూ తీసుకోవాలి.. ఎందుకంటే..?

మనకు తినేందుకు అనేక ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో సీడ్స్ కూడా ఒకటి. సీడ్స్‌లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. ఇవి మనకు పోషణను అందిస్తాయి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. ఈ క్రమంలోనే మనకు 8 రకాల సీడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.

## అవిసెలు..

అవిసె గింజల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. వాపులు రాకుండా చూస్తాయి. ఈ గింజల్లో లిగ్నన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. మీరు తినే ఆహారంపై కాసిన్ని అవిసె గింజలను రోజూ చల్లుకుని తినడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది. లేదంటే మీరు తాగే పానీయాల్లోనూ ఈ గింజలు లేదా వీటి పొడిని కలిపి తీసుకోవచ్చు. ఇక చియా విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది నీటిని శోషించుకుంటుంది. దీంతో ఈ విత్తనాలు జెల్ లాగా మారుతాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. చియా విత్తనాల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం, మెగ్నిషియం ఉంటాయి. ఇవి మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని కూడా మీరు స్మూతీలు, ఓట్ మీల్ వంటి వాటిల్లో కలిపి తీసుకోవచ్చు.

## గుమ్మడికాయ విత్తనాలు..

గుమ్మడికాయ విత్తనాల గురించి అందరికీ తెలిసిందే. వీటిల్లో మెగ్నిషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాల పనితీరుకు ఎంతగానో సహాయం చేస్తుంది. వీటి వల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. వాపులను తగ్గిస్తాయి. గుమ్మడికాయ విత్తనాలను రోస్ట్ చేసి తింటే ఎంతో రుచిగా ఉంటాయి. వీటిని మీరు సలాడ్స్, సూప్స్‌లో కలిపి తీసుకోవచ్చు. లేదంటే స్నాక్స్‌లా కూడా నేరుగా తినవచ్చు.

## పొద్దు తిరుగుడు విత్తనాలు..

పొద్దు తిరుగుడు విత్తనాల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. ఈ విత్తనాల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. ఈ విత్తనాలను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇక నువ్వుల్లో సెసమిన్, సెసమోల్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వాపుల నుంచి రక్షణ లభిస్తుంది. నువ్వుల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అందువల్ల నువ్వులను కూడా రోజూ తింటుండాలి.

## మెంతులు..

మెంతులను మనం తరచూ వాడుతుంటాం. మెంతులు ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. మెంతులను తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. మెంతులను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పరగడుపునే తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఇలా పలు రకాల గింజలను తినడం వల్ల ఎన్నో పోషకాలను పొందవచ్చు. అలాగే అనేక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.



# అధికారులా... రాబందులా!?






## ఉద్యోగులా... వ్యవస్థకు పట్టిన చీడపురుగులా?

## పదేళ్లలలో పది తరాలకు సరిపడ ఆస్తులా!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





- పరాన్న బుక్కులై సమాజాన్ని పీల్చి పిప్పిచేస్తారా?
- వ్యవస్థకు పట్టిన గ్రహణాలు..ప్రజల పాలిట శని గ్రహాలు.
- **ఉద్యోగంలో చేరి పదేళ్లు కూడా కాని వారి ఆస్థులు వందల కోట్లా!**
- కింది స్థాయి అధికారుల సంతకాల విలువ వందల కోట్లా!
- **వారికి సహకరించిన పై స్థాయి వాళ్లు వేల కోట్లు వెనకేసుకున్నట్లేనా!**
- ఏఈఈ సంపాదనే వందల కోట్లు దాటితే!
- **అతనికి సహకరించిన పై స్థాయి అధికారుల ఆస్తులు ఎన్ని కావాలి!**









- కింది నుంచి పై స్థాయి వరకు ఈ పంపకాలు ఎన్ని వేల కోట్లు దాటి వుండాలి!
- తెలంగాణ రాష్ట్రములోని అవినీతి ఉన్నతాధికారుల ఆస్థులు ఎన్ని లక్షల కోట్లు కావాలి!
- **ఏఈఈ నటేష్ తోనే విచారణతో వదిలేస్తారా!**
- **అన్ని స్థాయిలలో అధికారుల ఆస్తులును ఆరాతీస్తారా!**
- **రెరా విషయంలో అదే చేశారు!**
- బాలకృష్ణ తర్వాత ఇంత వరకు ఎవరి ఆస్థులు బయటకు రాలేదు!
- ఇరిగేషన్ లోనూ అదే కొనసాగిస్తారా!
- రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల అవినీతి కనిపించడం లేదా!
- **వందల కోట్ల భూ బదలాయింపుల లావాదేవీలు చూడడం లేదా!**
- రంగారెడ్డి జిల్లాలో ఇటీవల వందల కోట్ల రూపాయల భూములు చేతులు మారలేదా!
- పై స్థాయి వాళ్లను విచారించాల్సిన అవసరం లేదా?
- పదేళ్లలో రిజిస్ట్రేషన్ శాఖలో జరుగిన అవినీతి వెలికితీయరా?
- జిహెచ్ఎంసి లో అవినీతి అధికారులపై చర్యలు వుండవా?
- వారి ఆస్థులు జప్తు చేయరా?
- **శివారు మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగాల అవినీతి కనిపించడం లేదా?**

హైదరాబాద్,నేటిధాత్రి:
అధికారులా...రాబందులా!? లంచాలకు అలవాటు పడి మనుషులమే అన్న సంగతి మర్చిపోతున్నారా! రాబందులు ఆకలి తీర్చుకోవడం కోసమే వాలిపోతాయి. కళేబరాలను మాత్రమే పీక్కుతింటాయి. కానీ అధికారల అవతారంలో వున్న కొంతమంది అధికారులు లంచాల రూపంలో ప్రజలను పీక్కుతింటున్నారు. ప్రభుత్వానికి ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటూ, అదే ప్రజలను పీక్కుతింటున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన ఉద్యోగులు సమాజం మీద పెత్తనం చేస్తున్నారు. ప్రజలను పీడించుకుతింటున్నారు. రూపాయి కోసం దిగజారి బతుకుతున్నారు. ప్రజల కన్నీళ్లకు కూడా తాగుతున్నారు. వారి శాపనార్థాలను కూడా లెక్క చేయకుండా సొమ్ము చేసుకుంటున్నారు. మానవ సమాజంలో పరాన్న జీవులౌతున్నారు. అవినీతి వైరస్‌లు మారి ప్రజల రక్తం తాగుతున్నారు. అలాంటి వాళ్లు ఉద్యోగుల ముసుగులో వుండి, వ్యవస్థకు పట్టిన చీడ పురుగుల్లా మారిపోయారు. పెండల పురుగుల్లా అవినీతి సంపాదన కోసం బతుకుతున్నారు. సమాజమంతా చీ చీ అంటున్నా! తల తిప్పుకుంటూ పోతున్నారు! తూ తూ అని తిడుతున్నా తుడుచుకుంటున్నారు. ఎంగిలి మెతుకులకు ఆశపడి బతుకుతున్నారు. ఎంగికి కూడు కోసం ఎంతకైనా దిగజారిపోతున్నారు. కాసుల కోసం లాలూచి పడిపోయి, మనుషులమన్నది మర్చిపోతున్నారు. పరాన్న బుక్కులై సమాజాన్ని పీల్చి పిప్పిచేస్తున్నారు. వ్యవస్థకు పట్టిన గ్రహణాలౌతున్నారు..ప్రజల పాలిట శని గ్రహాలుగా తయారౌతున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఒక సగటు ఉద్యోగి పదేళ్లలలో పది తరాలకు సరిపడ ఆస్థులు సంపాదించుకోవడమా? ఒక వ్యాపారి నిద్రాహారాలు మాని, ఎప్పుడు తింటున్నామో! ఎక్కడ నిద్ర పోతున్నామో! తెలియక కంటి మీద కునుకులేని జీవితాలు గడుపుతున్నారు. కష్టపడి సంపాదించాలని జీవిత పోరాటం చేస్తున్నారు. బతకడానికి ఒక రైతు ఆరుగాలం శ్రమిస్తున్నాడు. నోట్లోకి నాలుగు వేళ్లు పోవడానికి నానా యాతన పడుతున్నాడు. పెట్టుబడి పెట్టి ప్రకృతికి ఎదురెళ్లుతున్నాడు. బతకులీడుస్తున్నాడు. నిత్యం కష్టం చేస్తున్నాడు. ఇలా సమాజంలో ఎవరి పని వారు చేసుకుంటున్నారు. కానీ ఒక్క ఉద్యోగులు మాత్రమే వీళ్లందరి పొట్టగొట్టి బతుకుతున్నారు. ఒక ఇరిగేషన్ శాఖ ఏఈఈ స్థాయి అధికారి ఉద్యోగంలో చేరి పదేళ్లు కూడా కాని వారి ఆస్థులు వందల కోట్లు సంపాదించడం అంటే ఏమిటి? జీతం ఎప్పుడు పడుతుందా? అని ఎదురుచూడాల్సిన ఉద్యోగి, జీతానికి వందల రెట్లు నెల రోజుల్లో సంపాదిస్తున్నాడా? ఒక్క సంతకంతో లక్షలు, కోట్లు కొల్లగొడుతున్నాడా! ఏ ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలో వాటి ఉల్లంఘనలకు పాల్పడడం ఏమిటి? ప్రభుత్వ భూములు కాపాడాల్సిన వ్యక్తి ఇతరులకు అప్పనంగా దోచి పెట్టడమేమిటి! హైదరాబాదు లో ఇరిగేషన్ శాఖలో ఏఈఈ నటేష్ సంపాదనే వెయ్యి కోట్లుగా తేలుతుంటే, పై స్థాయి అధికారుల సంపాదన ఎంత వుండాలి? వారికి ఎంత ముట్టి వుండాలి! వాళ్ల ఆస్థులు ఎవరు గుర్తించాలి! కింది స్థాయి అధికారుల సంతకాల విలువ వందల కోట్లా! వారికి సహకరించిన పై స్థాయి వాళ్లు చేసిన సంతకాలతో వేల కోట్లు వెనకేసుకున్నట్లేనా!? ఏఈఈ సంపాదనే వందల కోట్లు దాటినట్లు లెక్కలు తేలుతుంటే, అతనికి సహకరించిన పై స్థాయి అధికారుల ఆస్థుల విలువ ఎన్ని వేల కోట్లు అవుతాయి! కింది నుంచి పై స్థాయి వరకు ఈ పంపకాలు ఎన్ని వేల కోట్లు దాటి వుండాలి! మొత్తంగా తెలంగాణ రాష్ట్రములోని అవినీతి ఉన్నతాధికారుల ఆస్థులు ఎన్ని లక్షల కోట్లు కావాలి! ఈ లెక్కలు వేయడానికి, అవినీతి వాధికారుల భరతం పట్టడానికి పాలకులకు తీరిక వుండదు? ఒక రకంగా చెప్పాలంటే చేతకాదు! అయితే కనీసం అడ్డంగా దొరికిన నటేష్ ను అవినీతికి ప్రోత్సాహించిన శాఖ పెద్దలెవరు? ఎంత మంది వున్నారు. వాళ్లకెంతెంత ఏఏ సమయాల్లో ముడుపులు ముట్టాయన్నది తేల్చుతారా? లేక ఏఈఈ నటేష్ తోనే విచారణతో వదిలేస్తారా! అన్న ప్రశ్నలకు సమాధానాలు ఎవరు చెప్పాలి. ఇరిగేషన్ శాఖలో అన్ని స్థాయిలలో అధికారుల ఆస్థులును ఆరాతీస్తారా! ఇక్కడితో వదిలేస్తారా? అన్నది చూడాలి. ఎందుకంటే గతంలో రెరా విషయంలో అదే చేశారు! బాలకృష్ణ తర్వాత ఇంత వరకు ఎవరి ఆస్థులు బయటకు రాలేదు! అసలు హెచ్ఎండిలో ఏం జరిగిందనేదానిపై మళ్ళీ ఎలాంటి హడావుడి లేదు. ఇతర ఉద్యోగుల విషయంలో ఎలాంటి విషయాలు బయటకు రాలేదు. ఇరిగేషన్ లోనూ అదే కొనసాగిస్తారా! అన్న అనుమానాలే వ్యక్తమౌతున్నాయి. ఇదిలా వుంటే రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది? వందల కోట్ల భూ బదలాయింపుల లావాదేవీలు వెలుగు చూస్తూనే వున్నాయి.

రంగారెడ్డి జిల్లాలో ఇటీవల వందల కోట్ల రూపాయల భూములు చేతులు మారిన సందర్భాలున్నాయి. కింది స్థాయి అధికారులను అరెస్టు చేసి చేతులు దులుపున్నారు. పై స్థాయి వాళ్లను విచారించాల్సిన అంశాన్ని విస్మరించారు. రంగారెడ్డి జిల్లా డిఆర్‌పై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఆ శాఖ పెద్దలే ఆయనను తప్పించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖలో గత పదేళ్ల కాలంలో అంతులేని అవినీతి చోటు చేసుకున్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. పదేళ్లలో రిజిస్ట్రేషన్ శాఖలో జరుగిన అవినీతి వెలికితీస్తారా? ఇక జిహెచ్ఎంసిలో జరిగిన అవినీతి బాగోతాల చిట్టా చాంతాడంత వుంది. కానీ పట్టించుకున్న వాళ్లు లేరు. జిహెచ్ఎంసి లో అవినీతి అధికారులపై చర్యలు వుండవా? వారి చర్యలు పెద్దగా లేవు. శివారు మున్సిపాలిటీల మాయా జాలం అంతా ఇంతా కాదు. ఏసిబికి చిక్కిన ఇంజనీరింగ్ అధికారులు మళ్ళీ పోస్టింగ్‌లలోకి రావడం పరిపాటి అయింది. పైగా ఎక్కడ ఉద్యోగం పోగొట్టుకున్నారో అక్కడికే ప్రమోషన్ల మీద వచ్చి ఉద్యోగాలు వెలగబెడుతున్నారు. గతం కన్నా ఎక్కువగా మరింత అవినీతికి పాల్పడుతున్నారు.

ఒకప్పుడు ఎమ్మార్వో స్థాయి అధికారులు ఓ స్కూటర్ మీద కార్యాలయానికి వస్తే అదే గొప్ప. ఇప్పుడు అత్యంత ఖరీదైన కార్లలో షికార్లు చేస్తున్నారు. జిల్లాలలో ఎక్కడ ఉద్యోగం చేస్తున్నా హైదరాబాద్‌లో విలాసవంతమైన, అతి ఖరీదైన విల్లాలు కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలలో సగటు ఉద్యోగులు కూడా హైదరాబాద్‌లో సొంత ఇల్లు, నగర శివార్లలో ఫామ్ హౌజ్‌లు కొనుగోలు చేస్తున్నారు. ఉద్యోగం వచ్చే వరకు ఉద్యోగం వస్తే చాలు. జీవితం హాయిగా గడిస్తే చాలు. లైఫ్ సెటిలైనట్లే అనుకునే కాలం పోయింది. ఉద్యోగం సంపాదించుకుంటే చాలు. తరతరాలు కూర్చొని తిన్నా తరగని ఆస్థులు సంపాదించుకోవచ్చే దోరణి పెరుగుతోంది. గతంలో ఉద్యోగం చేసుకోవడమా! వ్యాపారం చేసుకోవడమా!! అన్న ఆలోచన వచ్చినప్పుడు లగ్జరీగా బతకాలంటే వ్యాపారమే మేలు అనుకునే వారు. గొర్రె తోక బెత్తెడు జీతంతో మధ్య తరగతి జీవితం తప్ప ఏ ముంటుంది అనుకునే వారు. కానీ ఇప్పుడు ఎంతటి కోటీశ్వరుడైనా, వేల కోట్ల సంపాదనా పరుడైనా మన ముందు చేతులు కట్టుకొని నిలబడే ఉద్యోగం వుంటే చాలు. కనుసైగతో కాలం గడుస్తుంది. ఒక్క సంతకంతో జీవితం మారిపోతుంది అనుకుంటున్నారు. ఒకప్పుడు రాజకీయ నాయకుల సంపాదనల మీద లెక్కలు కడుతుండే వారు. ఇప్పుడు కొన్ని డిపార్ట్మెంట్లలో పని చేసే కింది స్థాయి ఉద్యోగుల సంపాదన ముందు నాయకుల ఆస్థులు ఈకలు కూడా కాలేకపోతున్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో వచ్చిన ఊపు ఉద్యోగులను తోపులను చేశాయి. అందుకు ఆ శాఖ, ఈ శాఖ అన్న తేడా లేదు. చైన్ సిస్టంలా ఒక శాఖ నుంచి మరో శాఖ అనుమతుల పుణ్యమా అని శాఖలన్నింటి ఉద్యోగులకు లంచాలు కల్పతరువుగా మారిపోయాయి. వ్యాపారులు ఉద్యోగులకు మహా రాజపోషకులుగా మారిపోయారు. అధికారులను ఎప్పటికప్పుడు ప్రసన్నం చేసుకోవడానికి ఉద్యోగులకు ఏటియం లుగా మారిపోయారు. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగి అంటే సాదా సీదాగా వుండేవారు. ఇప్పుడు అధికారం, దర్పం, దర్జా వెలగబెడుతున్నారు. వారి ఆహార్యాన్ని చూపించి కూడా లంచాల విలువ పెంచుకుంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999